


SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 24 మార్చి 2024




## సార్వత్రిక ఎన్నికల్లో వీర మహిళల పాత్ర క్రియాశీలకం



* జనసేన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి

* రాష్ట్రానికి జనసేన – టీడీపీ – బీజేపీ కూటమి అవసరాన్ని గడప గడపకు చేర్చాలి

* జనసేన మహిళా నేతల సమావేశంలో పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీలో మహిళలకు ఎప్పుడూ ప్రత్యేక గుర్తింపు ఉంటుందని... ఈ సార్వత్రిక ఎన్నికలో వీర మహిళలు క్రియాశీలక పాత్ర తీసుకోవాలని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆకాంక్షించారు. 2029 సార్వత్రిక ఎన్నికల నాటికి 33 శాతం రాజకీయ రిజర్వేషన్లు అమలులోకి రానున్న నేపథ్యంలో వీర మహిళా విభాగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల సన్నాహకాల్లో భాగంగా శనివారం పార్టీ పీఏసీ, రాష్ట్ర కార్యవర్గంలో ఉన్న మహిళా నేతలు, వీర మహిళా విభాగం ప్రాంతీయ కన్వీనర్లు, నియోజకవర్గాల ఇంచార్జులతో మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కల్యాణ్ గారు మాట్లాడుతూ "రాష్ట్రంలో మహిళల సాధికారతకు సంబంధించిన పథకాలు, వారి సంక్షేమ కార్యక్రమాలు చిత్తశుద్ధితో అమలు కావడం లేదు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం 2029 నుంచి 33శాతం రిజర్వేషన్లు తీసుకురావడం మూలంగా మహిళల్లో మరింత రాజకీయ చైతన్యం వస్తుంది. అప్పటికల్లా మన వీర మహిళలు మరింత శక్తిమంతం కావాలి. ఈ సార్వత్రిక ఎన్నికల్లో మన పార్టీతో కలిసి నడుస్తున్న వీర మహిళలు చురుగ్గా బాధ్యతలు చేపట్టాలి. జనసేన – టిడిపి – బీజేపీ పొత్తు ఆవశక్యతను, కూటమి ప్రభుత్వ విధానాలను గడప గడపకు తీసుకు వెళ్ళాలి" అన్నారు.

* జనసేన పోటీ చేసే స్థానాల్లో ప్రచారం చేపట్టాలి: శ్రీ నాదెండ్ల మనోహర్

పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ.. "జనసేన పార్టీ ఈసారి శాసనసభలో బలమైన అడుగు వేయాలి అని శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆకాంక్ష. అందుకోసం ప్రతి ఒక్కరం బాధత్యతో పని చేయాలి. ఇందుకోసం మహిళా నేతలు సన్నద్ధం కావాలి. ప్రస్తుతం జనసేన పార్టీ బరిలోకి దిగుతున్న నియోజకవర్గాల్లో మీకు కొన్ని బాధ్యతలు అప్పగించాలని అధ్యక్షుల వారు నిర్ణయించారు. మహిళా, యువ ఓటర్లతో మన పార్టీ విధానాలు, ప్రజలకు ఏ విధంగా అండగా ఉంటున్నదీ తెలియచెప్పండి. మన అభ్యర్థులంతా విజయం సాధించాలి" అన్నారు.

* మహిళల భద్రత... సంక్షేమానికి ప్రాధాన్యం: శ్రీ కె.నాగబాబు

పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె.నాగబాబు గారు మాట్లాడుతూ.. "రాష్ట్రంలో మహిళల భద్రత, సంక్షేమానికి పార్టీ ప్రాధాన్యం ఇస్తుంది. పార్టీ కమిటీల్లోనూ వారికి సముచిత స్థానం కల్పిస్తున్నాం. వారి గౌరవాన్ని పెంచే విధంగా మరిన్ని నిర్ణయాలు ఉంటాయి. ఈ రోజు సమావేశంలో పార్టీ కార్యక్రమాల నిర్వహణ కోసం, ఎన్నికల్లో తాము ఏ విధంగా ముందుకు వెళ్ళాలి అనుకొంటున్నదీ మహిళా నేతలు అందించిన సూచనలు ఎంతో విలువైనవి" అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి ప్రొఫెసర్ కోటంరాజు శరత్ కుమార్ పాల్గొన్నారు.



## పి.గన్నవరం నియోజకవర్గం జనసేనదే

* స్థానిక ఎన్నికల్లోనే సత్తా చాటారు... సార్వత్రిక ఎన్నికల్లోనూ అదే స్ఫూర్తి కొనసాగించాలి

* పి.గన్నవరం నియోజకవర్గం నేతలతో జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్

* శ్రీ గిడ్డి సత్యనారాయణకు ఎన్నికల నియమావళి పత్రాలు అందించిన శ్రీ పవన్ కల్యాణ్

శతఘ్ని న్యూస్: 'స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ వాళ్ళు దౌర్జన్యాలు... అక్రమాలకు పాల్పడి కనీసం నామినేషన్ వేసే పరిస్థితి కూడా లేకుండా చేశారు. వాటిని తట్టుకొని పి.గన్నవరం నియోజకవర్గంలో జనసేన నాయకులు అంతా ఒక మాట మీద నిలబడి స్థానిక రాజకీయ పరిణామాలకు అనుగుణంగా ఇతర పక్షాలతో కలిసి సత్తా చాటారు. ఇదే స్ఫూర్తిని సార్వత్రిక ఎన్నికల్లో కూడా కొనసాగించాలి. పి.గన్నవరం నియోజకవర్గం కచ్చితంగా జనసేనదే. గెలుపూ మనదే' అని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారు స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పి.గన్నవరం నియోజకవర్గం నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కల్యాణ్ గారు మాట్లాడుతూ "పి.గన్నవరం నియోజకవర్గానికి స్థానిక ఎన్నికల సమయంలో పూర్తి స్థాయి ఇంఛార్జ్ లేకపోయినా అక్కడి పార్టీ నేతలు, వీర మహిళలు, జన సైనికులు ఒకే తాటి మీద నిలిచారు. పార్టీ విధివిధానాలను అనుసరించారు. ప్రతి కార్యక్రమాన్నీ విజయవంతం చేశారు. ఈ నియోజక వర్గ నాయకులు, కార్యకర్తలు అనుసరించిన విధానం అందరికీ ఆదర్శం. రాబోయే ఎన్నికలు రాష్ట్రం దిశదశను నిర్దేశించేవి. ప్రతి స్థానం కీలకమే" అన్నారు. ఈ సందర్భంగా పి.గన్నవరం నియోజకవర్గం ఇంఛార్జ్ శ్రీ గిడ్డి సత్యనారాయణకు ఎన్నికల నియమావళి, నిబంధనలతో కూడిన పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కె.నాగబాబు గారు, ఉపాధ్యక్షులు శ్రీ బి.మహేందర్ రెడ్డి గారు, జాతీయ అధికార ప్రతినిధి శ్రీ వేములపాటి అజయ్ కుమార్ గారు, కార్యక్రమాల నిర్వహణ కమిటీ కన్వీనర్ శ్రీ కళ్యాణం శివ శ్రీనివాస్ గారు, నియోజవర్గం ముఖ్య నాయకులు, ఎంపీపీలు, సర్పంచులు పాల్గొన్నారు.

## ఓటు బదిలీ వంద శాతం జరుగుతుంది




* శ్రీ పవన్ కళ్యాణ్ వ్యూహం ప్రతిఫలాలు చూడబోతున్నాం

* గత వారం రోజుల్లో వెయ్యి మందికిపైగా కార్యకర్తలతో ముఖాముఖి మాట్లాడాను

* అందరి నోటా ఒకటే మాట– పార్టీ నిర్ణయాన్ని శిరసా వహిస్తాం.. కూటమి అభ్యర్థులను గెలిపించుకుంటాం

శతఘ్ని న్యూస్: జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీల మధ్య ఓటు బదిలీ వంద శాతం జరిగి తీరుతుందని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె.నాగబాబు ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. వ్యతిరేక ఓటు చీలనివ్వం అని గత ఏడాది ఇప్పటం సభలో ప్రకటించిన శ్రీ పవన్ కళ్యాణ్ గారి వ్యూహాల తాలూకూ ప్రతిఫలాలు మనందరం చూడబోతున్నాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాల కోసం పొత్తును కుదర్చడానికి, వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం ఎత్తులు వేసిన శ్రీ పవన్ కళ్యాణ్ గారి కృషి శ్లాఘనీయం. మొదటి నుంచి నేను గమనిస్తున్నా అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఏ అంశాన్ని ప్రస్తావించినా, ఏ నిర్ణయం తీసుకున్నా అనతి కాలంలోనే అనూహ్యమైన ఫలితాలు వస్తుంటాయి. శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆలోచనలతో ఆవిర్భవించిన జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ మైత్రికి ప్రజల నుంచి విశేషమైన స్పందన వస్తోంది. మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో గత వారం రోజులుగా వెయ్యి మందికి పైగా కార్యకర్తలతో ముఖాముఖి మాట్లాడాను. అందరి నోటా ఒకటే మాట.. "అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి నిర్ణయాన్ని శిరసా వహిస్తాం. కూటమి అభ్యర్థులను గెలిపించుకుంటాం.." అనేదే. పొత్తు కారణంగా పోటీ చేసే అవకాశం లభించని పలువురు ఆశావహులను కూడా కేంద్ర కార్యాలయంకు ఆహ్వానించి ఒక్కొక్కరితో సుదీర్ఘంగా మాట్లాడడం జరిగింది. "ఈ దఫా మాకు అవకాశం రాక పోయినా ఫర్వాలేదు. వచ్చే ఎన్నికల వరకూ ఆగుతాం. కానీ ఇప్పుడు మాత్రం కూటమి అభ్యర్థులు గెలవాలి., దాని కోసం మా శాయశక్తులా కృషి చేస్తాం.." అని జనసేన పార్టీ ఆశావహులు, నియోజకవర్గ ఇన్చార్జిలు, రాష్ట్ర నాయకులు, ఆయా జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు చెప్తున్న విధానం పార్టీ బలాన్ని పెంచుతోంది. ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతం కోసం పని చేస్తున్న ప్రతీ ఒక్క నాయకుడికి, కార్యకర్తకు ఉమ్మడి ప్రభుత్వంలో గౌరవం లభిస్తుందని అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు నాతో స్వయంగా చెప్పారు. ప్రతీ కార్యకర్త, వీర మహిళ, నాయకుడి కృషిని శ్రీ పవన్ కళ్యాణ్ గారు గుర్తిస్తారు. పొత్తులో భాగంగా మొత్తం 175 శాసన సభ స్థానాల్లో, 25 లోక్ సభ స్థానాల్లో ఎవరు పోటీ చేసినా అందరినీ మన జనసేన అభ్యర్థులుగా, మన కూటమి అభ్యర్థులుగా భావించి గెలిపించుకోవాలని జన సైనికులను, వీర మహిళలను, జనసేన శ్రేణులను మరొక్కసారి కోరుతున్నా. ఉమ్మడి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని తెలుగుదేశం కార్యకర్తలను, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలను కోరుతున్నానని శ్రీ నాగబాబు పేర్కొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
ఆదివారం, 24 మార్చి 2024




# ఓడిపోతున్నామని తెలిసే అలజడులు సృష్టించేందుకు వైసీపీ ప్రయత్నం

* క్షేత్రస్థాయిలో మూడు పార్టీల సమన్వయం కీలకం
* విష ప్రచారాలు చేసేందుకు వైసీపీ పన్నాగం
* నాయకులు అప్రమత్తంగా ఉండాలి
* రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆలోచించి తీసుకున్న పొత్తు నిర్ణయం ఇది
* మూడు పార్టీల ఎన్నికల వర్క్ షాపులో జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్



శతఘ్ని న్యూస్: 'మూడు పార్టీల పొత్తు.. ఈ రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశించేలా ఉంటుంది. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడిగా గెలిచి, ప్రజా ప్రభుత్వం స్థాపించాలంటే రాష్ట్ర స్థాయి నాయకుల్లోనే సమన్వయం సాధిస్తే సరిపోదు. పొత్తు పూర్తిస్థాయిలో విజయం సాధించాలంటే బూత్ స్థాయి కార్యకర్తల్లోనూ పూర్తి సమన్వయం అవసరం' అని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు అన్నారు. శనివారం విజయవాడలో నిర్వహించిన ఎన్నికల వర్క్ షాపులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ ''వచ్చే ఎన్నికలు అత్యంత కఠినమైనవి. రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆలోచించి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదు అనే సంకల్పంతో పొత్తుల కోసం ముందుకు కదిలారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులపై కీలకమైన బాధ్యతలు ఉన్నాయి. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత వారిపై ఉంది. క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నపుడు ఈ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న కుతంత్రాలు తెలుస్తున్నాయి. అన్ని వైపుల నుంచీ జాగ్రత్తలు తీసుకోవాలి.

* పొత్తుపై విషం చల్లేలా వైసీపీ ప్రయత్నం

టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల పొత్తు కుదరదు అనుకున్న తరుణంలో మూడు పార్టీలూ ఏకమై ముందుకు కదలడాన్ని వైసీపీ జీర్ణించుకోలేకపోతోంది. అపజయం వైసీపీ వాళ్ళకి ఇప్పటికే అర్ధమైంది. పొత్తులో ఎలాగైనా అపోహలు నింపడానికి వైసీపీ విశ్వప్రయత్నం చేస్తోంది. సోషల్ మీడియా వేదికగా రకరకాల అబద్ధాలను సృష్టించి ప్రచారం చేస్తుంది. దీనిపై మూడు పార్టీల కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలి. ఏదైనా సమస్య వస్తే నియోజకవర్గ స్థాయిలో సమసిపోయే అంశమైతే, మూడు పార్టీల నాయకులు మాట్లాడుకొని దాన్ని పరిష్కరించుకోవాలి. రాష్ట్రస్థాయి సమస్య అయితే వెంటనే రాష్ట్ర నాయకత్వాన్ని సంప్రదించి నిర్ణయం తీసుకోవాలి. అనవసర ఉద్రేకాలకుపోకుండా, వచ్చిన సమాచారాన్ని నిర్ధారించుకున్న తర్వాతే స్పందించాలి. వైసీపీకి ఇప్పటికే వచ్చే ఎన్నికల్లో ఓటమి ఎలా ఉండబోతోందనేది తెలిసిపోయింది. అందుకే రాష్ట్రంలో ఏదో ఒక అలజడి సృష్టించాలని ఎత్తుగడలు వేస్తోంది. శాంతిభద్రతల సమస్యలు రాష్ట్రంలో తీసుకురావాలని చూస్తోంది. ఇప్పటివరకు రోజూ మానసిక దాడులు చేసి, సోషల్ మీడియాలో రకరకాల విష ప్రచారాలు పుట్టించిన వైసీపీ నేతలు, విపక్షాలపై భౌతిక దాడులకు దిగేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నెలలోనే ఇలాంటివి రాష్ట్రంలో ఎన్నో జరిగాయి. దీనిపై మూడు పార్టీలు కలిసికట్టుగా పోరాడాల్సిన అవసరం ఉంది. వచ్చే ఎన్నికల్లో బూత్ స్థాయి నుంచి మూడు పార్టీలు ఉమ్మడిగా జట్టుకట్టి, ఈ వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలి. రాష్ట్రానికి మంచి భవిష్యత్తును ఇవ్వాలి.'' అన్నారు.

**బాబాయ్ ని చంపేశాం మాకు ఓట్లు వేయండి అని అడుగుతారా?**

* ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా శ్రీ పవన్ కళ్యాణ్ పొత్తులకు ముందడుగు వేశారు
* శ్రీ నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ ''రాష్ట్రాన్ని అన్ని రకాలుగా నాశనం చేసిన వైసీపీకి వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక అర్హత లేదు. అసలు వచ్చే ఎన్నికల్లో వీళ్ల నాయకుడు ఏమని ప్రజల్ని ఓట్లు అడుగుతాడు..? బాబాయ్ ని చంపేశాం అని ఓట్లు అడుగుతారా... ఓట్లు వేయకపోతే మిమ్మల్ని చంపేస్తాం అని అడుగుతారా..? రాష్ట్రాన్ని డ్రగ్స్ రాజధానిగా మార్చారు. అంతర్జాతీయ డ్రగ్స్ కార్యకలాపాలకు కేంద్రం చేశారు. వైసీపీ పాలన మొదలైన దగ్గర నుంచి వీరు అంతర్జాతీయ స్మగ్లర్లతో చేతులు కలిపినట్లు అర్థమవుతోంది. గంజాయితోపాటు డ్రగ్స్ కు ఆంధ్రప్రదేశ్ వేదికగా చేశారు. అదిఇది అని కాదు.. అన్నింట్లో అవినీతి, అక్రమంతో ఆంధ్రప్రదేశ్ ప్రతిష్ఠ దిగజారిపోయింది. దేశంలోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా ఇప్పుడు రాష్ట్రం పరువుపోయే పరిస్థితి తీసుకొచ్చారు. దేశంలో 400పైగా సీట్లతో ఎన్డీయే ప్రభుత్వం రావాలి. రాష్ట్రంలో 160 పైగా సీట్లతో ఎన్డీయే ప్రభుత్వం రావాలి. అప్పుడే సంపూర్ణ అభివృద్ధి దిశగా రాష్ట్రం ముందుకు కదులుతుంది. దేశం వేగంగా అభివృద్ధి చెందుతోంది. రాష్ట్ర భవిష్యత్తు కోసం మూడు పార్టీల నుంచి కొన్ని త్యాగాలు తప్పలేదు. పార్టీ కోసం అయిదేళ్లు కష్టపడిన చాలామందికి సీట్లు రాలేదు. ఇది కేవలం అధికారం కోసం ఏర్పడిన పొత్తు కాదు.. రాష్ట్ర భవిష్యత్తు కోసం తీసుకున్న నిర్ణయం. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా శ్రీ పవన్ కళ్యాణ్ గారు ముందుకు వచ్చి పొత్తులకు ముందడుగు వేశారు. అదే స్ఫూర్తితో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపి, సరికొత్త రాష్ట్రాన్ని ఆవిష్కరించుకుందాం'' అన్నారు.

* రాష్ట్రం కోసం తగ్గిన నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్: శ్రీ పాక సత్యనారాయణ, బీజేపీ నాయకులు

ఈ సమావేశంలో బీజేపీ నాయకులు శ్రీ పాక సత్యనారాయణ గారు మాట్లాడుతూ ''రాష్ట్ర క్షేమమే లక్ష్యంగా ఎక్కడా అహానికి పోకుండా వెనక్కు తగ్గిన గొప్ప నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు. ప్రజలకు కంటకంగా మారిన వైసీపీ పాలన నుంచి రాష్ట్రాన్ని రక్షించాలనే ఆయన సంకల్పం ఉన్నతమైనది. మూడు పార్టీల పొత్తు కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో ఘన విజయం సాధించబోతోంది. అన్ని స్థాయిల్లోనూ మూడు పార్టీల నాయకుల సమన్వయం దీనికి చాలా అవసరం. లేనిపోని ఈగోలకు పోకుండా ప్రతి ఓటు కచ్చితంగా బదిలీ అయ్యేలా నాయకులు బాధ్యత తీసుకొని పనిచేయాలి. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఉండటం వల్ల డబుల్ ఇంజిన్ సర్కారు సాయంతో రాష్ట్రం మరింత వేగంగా అభివృద్ధి సాధిస్తుంది. టిక్కెట్ రాని నాయకులు ఏ మాత్రం నిరుత్సాహపడకుండా ఈ ఎన్నికల్లో పనిచేయాలి. అన్ని రంగాల్లో విఫలమైన వైసీపీని ఇంటికి పంపాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉంది.'' అన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు, జనసేన నాయకులు శ్రీ కందుల దుర్గేష్, బీజేపీ నాయకులు శ్రీ పాతూరి నాగభూషణం పాల్గొన్నారు.

## జనసేనలో చేరిన గూడూరుకు చెందిన న్యాయవాది శ్రీ కొణిదెల ముని గిరీష్



శతఘ్ని న్యూస్: గూడూరు నియోజకవర్గానికి చెందిన న్యాయవాది, పీసీసీ మాజీ కార్యదర్శి శ్రీ కొణిదెల ముని గిరీష్ జనసేనలో చేరారు. శనివారం సాయంత్రం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈ చేరికల కార్యక్రమం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కె.నాగబాబు గారు కండువా వేసి జనసేనలోకి సాదరంగా ఆహ్వానించారు. శ్రీ ముని గిరీష్ ప్రజారాజ్యంలో చురుగ్గా వ్యవహరించారు. ఈయనతోపాటు శ్రీ పేటేటి చంద్రనీల్, శ్రీ కొమ్మా రవీంద్రబాబు తదితరులు పార్టీలో చేరారు. పార్టీ జాతీయ అధికార ప్రతినిధి శ్రీ వేములపాటి అజయ్ కుమార్ గారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పోలవరం ప్రాంత సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేస్తాం



* పోలవరం నియోజకవర్గ నాయకులతో శ్రీ పవన్ కళ్యాణ్ భేటీ

శతఘ్ని న్యూస్: పోలవరం నియోజకవర్గంలో ఉన్న సమస్యల పరిష్కారానికి ఉమ్మడి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పోలవరం నియోజకవర్గ నాయకులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆ నాయకులు తమ నియోజకవర్గ సమస్యలు తెలియచేశారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం విషయంలోనే కాదు... నిర్వాసితులకు పునరావాస కల్పన, పరిహారం చెల్లింపులోనూ వైసీపీ ప్రభుత్వం విఫలమైందని వారు చెప్పారు. ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాల కల్పన అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులను వివరించారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పందిస్తూ "పోలవరం ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, అక్కడి సమస్యలపై అవగాహన ఉంది. మెరుగైన విద్య, వైద్యంతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించడంపైనా దృష్టిపెడతాము. ఈ నియోజకవర్గంలో జనసేన సత్తా చూపాల్సిన సమయం వచ్చింది. తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ప్రభుత్వం వస్తుంది" అన్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకుడు శ్రీ చిర్రి బాలరాజుకు ఎన్నికల నియమావళి, నిబంధనలతో కూడిన పత్రాలను అందచేశారు. ఈ సమావేశంలో శ్రీ కరాటం రాంబాబు, శ్రీ గడ్డమణుగు రవికుమార్, శ్రీ కరాటం సాయి చంద్రమోహన్ పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 24 మార్చి 2024









## పార్వతీపురం పట్టణంలో భగత్ సింగ్ కు ఘన నివాళులు



శతఘ్ని న్యూస్: పార్వతీపురం పట్టణంలో జనసేన, తెలుగుదేశం నాయకులు స్థాపించిన స్వాతంత్ర సమరయోధుడు, విప్లవ వీరుడు భగత్ సింగ్ విగ్రహానికి ఆయన వర్ధంతి సందర్భంగా, జనసేన భగత్ సింగ్ యువజన సేవా సంఘం అధ్యక్షులు చిట్లు గణేశ్వరరావు ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులు అర్పించటం జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి, బాబు పాలూరు, టిడిపి మాజీ ఎమ్మెల్యే చిరంజీవి మాస్టర్, టీడీపీ సీనియర్ నాయకులు మజ్జి క్రిష్ణ మోహన్, టిడిపి మాజీ పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు కోల బాబు, జనసేన పార్టీ పార్వతీపురం మండల అధ్యక్షురాలు ఆగూరు మణి, బలిజిపేట మండల అధ్యక్షులు బంకురు పోలి నాయుడు, పార్వతిపురం జిల్లా నాయకులు, గుంట్రెడ్డి గౌరీ శంకర్, బోనెల ఇందు, గంటేడ స్వామి నాయుడు, నారాయణపురం ఆదినారాయణ, తేజ, జానీ మాస్టర్, అనంత్, సిగడం భాషా, మొదలగు నాయకులు పాల్గొని ఘనంగా నివాళి అర్పించడం జరిగింది. ఇంక్విలాల్ జిందాబాద్ అని నినదిస్తూ శ్రీ భగత్ సింగ్ గారి ఆశయాలు, పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తామని ప్రమాణం చేయడం జరిగింది.

## మాగుంట రాఘవరెడ్డితో సమావేశమైన ఇమ్మడి కాశీనాథ్

శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా, జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయం నందు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి తనయుడు మాగుంట రాఘవరెడ్డి జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ తో సమావేశం జరిగినది. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీ తరుపున మార్కాపురం నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని రాఘవరెడ్డికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శులు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, అభిమానులు పాల్గొన్నారు. కళ్యాణదుర్గం, జనసేన వీరమహిళల ఇంచార్జులు షేక్ తార, మమత, కల్పన, కళ్యాణ దుర్గం ముఖ్యనాయకులు రాజు, అనిల్ పాళ్యం, దొడగట్ట ముఖ్యనాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.



## కొరిపల్లి గ్రామంలో జనసేన-టీడీపీ, బీజేపీ ఉమ్మడి ప్రచారం

శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్: కరప మండలం, కొరిపల్లి గ్రామంలో స్థానిక జనసేన, టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో జనసేన-టీడీపీ, బీజేపీ పార్టీల ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి పంతం నానాజీ టీడీపీ కాకినాడ రూరల్ కో -ఆర్డినేటర్ మాజీ శాసనభ్యులు శ్రీమతి &శ్రీ పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులు, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మీ పవిత్ర మైన ఓటు ముద్రను గాజు గ్లాసు గుర్తు పై వేసి అఖండ మెజారిటి తో గెలిపించాలని కోరుతూ, అదేవిధంగా గ్రామం లోని ప్రజాసమస్యలు తెలుసుకుంటూ ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్ డి ఏ ప్రభుత్వం హయాంలో మౌలిక వసతులు కల్పిస్తామని, మా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తూ అభివృద్ధి కూడా చేసి చూపిస్తామని, యువతకి ఉద్యోగాలు కల్పనకు కృషి చేస్తామని, మీ సమస్యలను పరిష్కరిస్తామని, ఈ జగన్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి అభివృద్ధి లేకుండా, యువత భవిష్యత్ పాడుచేసాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం, నాయకులు రెడ్డి సత్యనారాయణ, నూరుకుర్తి సూరిబాబు, దెయ్యాల రాంబాబు, దెయ్యాల త్రిమూర్తులు, దెయ్యాల వీరబాబు, బీజేపీ, జనసేన రాష్ట్ర, మండల, గ్రామ స్థాయి నాయకులు, స్థానిక జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.



## అవకాశం ఇస్తే సత్తా చాటుతాం: అతికారి దినేష్

శతఘ్ని న్యూస్: రాజంపేట, రాజంపేట అసెంబ్లీ టికెట్ జనసేన పార్టీకి కేటాయించాలని, నియోజకవర్గంలో పార్టీకి బలమైన కేడర్ ఉందని, అవకాశం ఇస్తే సత్తా చాటుతామని జనసేన పార్టీ సమన్వయ కర్త అతికారి దినేష్ పేర్కొన్నారు. మే నెలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జనసేన నాయకులు, కార్యకర్తలకు ఎన్నికల ప్రణాళిక పట్ల అతికారి దినేష్ దిశా నిర్దేశం చేశారు. మన్నూరులోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జనసైనికుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రలోభాలకు ఎవరూ లొంగవద్దని సూచించారు. వైసిపి నిరంకుశ పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి కలిగించడానికే తమ అధినేత పవన్ కళ్యాణ్ పొత్తులు పెట్టుకోవడం జరిగిందని తెలిపారు. అధికారం, పదవుల కన్నా రాష్ట్ర భవిష్యత్తే పవన్ కళ్యాణ్ ఆకాంక్ష అని, అభిమానులు ఈ విషయం అర్థం చేసుకోవాలని కోరారు. రాజంపేట నియోజకవర్గంలో ఇప్పటివరకు తాము నిర్వహించిన సేవా కార్యక్రమాలు, ప్రజలలో తమకున్న ఆదరణను గమనించి నియోజకవర్గ అసెంబ్లీ సీటు జనసేనకు కేటాయించి తనను అభ్యర్థిగా ప్రకటిస్తే రాజంపేట నియోజకవర్గం లో జనసేన జెండా ఎగురవేసి తీరుతానని ధీమా వ్యక్తం చేశారు. జనసేన, బిజెపి, టిడిపి పొత్తులో భాగంగా రాజకీయ సమీకరణలలో తమ అధినాయకుడు పవన్ కళ్యాణ్ నిర్ణయం మేరకు ఏ పార్టీకి టికెట్ లభించినా తమ సంపూర్ణ మద్దతు తెలియజేసి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా అడుగులు వేయాలని సూచించారు. జనసేనాని ఆశయ సాధన కోసం కృషి చేస్తూ, ఆయన అడుగుజాడల్లో నడిచి ఉమ్మడి అభ్యర్థిని అఖండ మెజారిటీతో గెలిపించుకోవడమే మన ముందున్న లక్ష్యమని, ఇందుకోసం ప్రతి జన సైనికుడు పోరాడాలని సూచించారు. కూటమి గెలుపే అంతిమ లక్ష్యంగా మూడు పార్టీల కార్యకర్తలను, అభిమానులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ వీర మహిళ వరలక్ష్మి, మరియు జనసేన నాయకులు పోలిశెట్టి శ్రీనివాసులు, గుగ్గిల నాగార్జున, కొట్టే శ్రీహరి, ఓబులేష్, జయరామయ్య, శ్రీరాములు, కత్తి సుబ్బరాయుడు, ఇదాయత్, కళ్యాణ్, రాజా, కొండల గారి రవి, మస్తాన్ రాయల్, రత్నం తదితరులు పాల్గొన్నారు.




# శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

ఆదివారం, 24 మార్చి 2024


## రాష్ట్రాన్ని నిర్వీర్యం చేసిన జగన్



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం: తాను అధికారంలోకి వస్తే సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తానని అధికారం చేపట్టిన జగన్ రాష్ట్రాన్ని డ్రగ్స్ ఆంధ్రప్రదేశ్ గా మార్చారని జనసేన నియోజకవర్గం ఇంచార్జ్, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం పెద్ద తాడేపల్లిలో పల్లెపోరు కార్యక్రమాన్ని శనివారం మూడో రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ పల్లెపోరు కరపత్రాలను పంపిణి చేశారు. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి మాట్లాడుతూ పోత్తు ధర్మం పాటించి ప్రతి ఒక్కరు కూడా నిస్వార్ధంగా కూటమి గెలుపునకు పనిచేయాలని రాష్ట్ర అభివృద్ధి చేయంగా కూటమి పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సమస్యలు అడిగి తెలుసుకుంటూ ముందుకు కదిలారు. శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యవస్థలను నిర్వీర్యం చేసి జగన్ సర్కార్ రాష్ట్రాన్ని ఇటు ఆర్థికంగాను, అభివృద్ధి పరంగాను అంధకారంలోకి నెట్టిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం బిజెపి జనసేన ఉమ్మడి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దొడగట్టలో ఇంటింటా జనసేన-టిడిపి-బిజెపి ఉమ్మడి ప్రచారం



శతఘ్ని న్యూస్: కళ్యాణదుర్గం నియోజకవర్గం: జనసేన-టిడిపి-బిజెపి ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబుకి మద్దతుగా శనివారం కళ్యాణ దుర్గం మున్సిపాలిటీ పరిధిలో దొడగట్టలో ఇంటింటా ప్రచార కార్యక్రమంలో అమిలినేని యశ్వంత్ & అమిలినేని సురేంద్రబాబు కుటుంబ సభ్యులతో కలిసి జనసేన-టిడిపి ఇంటింటా ఉమ్మడి ప్రచారం నిర్వహించడం జరిగింది. 114 చెరువులకు నీరు తీసుకువచ్చి తీసుకువచ్చి కళ్యాణదుర్గం నియోజకవర్గం అభివృద్ధి చేసుకొని స్థానికంగా యువతకు పరిశ్రమలు స్థాపించి ఉద్యోగ కల్పన చేయటం జరుగుతుంది అని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళ్యాణదుర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బాల్యం రాజేష్, జిల్లా కార్యదర్శులు లక్ష్మీ నరసయ్య మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కళ్యాణదుర్గం పట్టణ అధ్యక్షులు సీ పీ. వంశీకృష్ణ, కళ్యాణ దుర్గం మండల అధ్యక్షులు జాకీర్ హుసేన్, కళ్యాణ దుర్గం మండలం ఉపాధ్యక్షులు శ్రీనివాస్ కళ్యాణదుర్గం, జనసేన వీరమహిళల ఇంచార్జులు షేక్ తార, మమత, కల్పన, కళ్యాణ దుర్గం ముఖ్యనాయకులు రాజు, అనిల్ పాళ్యం, దొడగట్ట ముఖ్యనాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేనపార్టీ ఉచిత వాటర్ ట్యాంకర్



శతఘ్ని న్యూస్: రాజోలు, రామేశ్వరం గ్రామంనకు చెందిన జనసైనికుడు పెద్దిరెడ్డి రాజునాయుడు శ్రీమతి విజయ దంపతుల ద్వితీయ కుమారుడు జగదీష్ నాయుడు పుట్టినరోజు సందర్భంగా వారు ట్రాక్టర్ డీజల్ మరియు డ్రైవర్ జీతం ధన సహాయంతో జనసేనపార్టీ చిరుపవన్ సేవాసమితి ఉచిత వాటర్ ట్యాంకర్ ద్వారా త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్న సఖినేటిపల్లి స్టీమర్ రేవు ప్రాంత ప్రజలకు జనసేనపార్టీ అద్వర్యంలో ఉచిత త్రాగునీరు అందించడం జరిగిందని జనసేనపార్టీ చిరుపవన్ సేవాసమితి ఉచిత వాటర్ వ్యవస్థాపకులు మరియు రాజోలు జనసేన నాయకులు నామన నాగభూషణం తెలిపారు.

## నాగబాబును మర్యాదపూర్వకంగా కలిసిన అబ్బాస్



శతఘ్ని న్యూస్: మంగళగిరి, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి మరియు పిఏసి సభ్యులు కొణిదెల నాగబాబును మామిడికుదురు మండల జనసేన మైనారిటీ నాయకులు సర్కిల్ రజా అలీ అబ్బాస్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## సుబ్బారావు కుటుంబాన్ని పరామర్శించిన అతికారి కృష్ణ



శతఘ్ని న్యూస్: రాజంపేట, ప్రభుత్వ వైసీపీ నాయకుల ఆగడాలకు దుర్మార్గాలకు తట్టుకోలేక ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం కు చెందిన సుబ్బారావు కుటుంబీకులు ముగ్గురు బలవన్మరణానికి కారకులైన ఒంటిమిట్ట వైసిపి నాయకులు. ఈ కుటుంబానికి రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు అతికారి కృష్ణ వారి కుటుంబాన్ని కలిసి పరామర్శించడం జరిగినది. కృష్ణ చాలా దిగ్భ్రాంతికి గురై ఈ కుటుంబంలో ఈ విధంగా జరగడం చాలా బాధాకరమని ఆయన తెలియజేశారు. వీరి కుటుంబానికి అన్ని విధాల నేను అండగా ఉంటానని అన్ని సహాయ సహకారాలు నేను అందజేస్తానని ఆ కుటుంబీకులకు ధైర్యాన్ని ఆయన తెలియజేయడం జరిగినది.

## ఉమ్మడి అభ్యర్థి గెలుపు కోసం నా పూర్తి సహాయ సహకారాలు అందిస్తా: శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి



శతఘ్ని న్యూస్: ఎన్టీఆర్ జిల్లా, నందిగామ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి ఆరోగ్యం సరిలేదని తెలుసుకున్న నందిగామ నియోజకవర్గం తుర్లపాడు గ్రామంకి చెందిన టీడీపి నాయకులు దాసరి యేసుప్రభు మరియు జనసేన మండల ఉపాధ్యక్షులు పురంశెట్టి నాగేంద్ర ఆధ్వర్యంలో జనసేన మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు జనసైనికులు రమాదేవి ఇంటికి వెళ్ళి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి పార్టీ గ్రామ అధ్యక్షులు దాసరి ఏసుప్రభు మాట్లాడుతూ, నందిగామ నియోజకవర్గంలో తంబళ్ళపల్లి రమాదేవి జనసేన పార్టీ సమన్వయకర్తగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి వినూత్నమైన కార్యక్రమాలతో ఆమెకంటూ ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్నారని, జనసేన పార్టీ కేడర్ బలోపేతానికి ఆమె రాత్రి, పగలు అలుపెరగకుండా శ్రమించి జనసైనికులలో నూతన ఉత్సాహాన్ని నింపి జనసేన పార్టీ అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గంలోని జనసేన నాయకులు జనసైనికులు వీర మహిళల యొక్క సహకారంతో మరియు మా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో నందిగామ నియోజకవర్గంలో జనసేన పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశానని తెలియజేశారు. తిరిగి పూర్తి ఆరోగ్యంతో త్వరలో ఎన్నికల సమయానికి ఉమ్మడి అభ్యర్థి గెలుపు కోసం నా పూర్తి సహాయ సహకారాలను అందించి విజయం కోసం కృషి చేస్తానని రమాదేవి అన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ టిడిపి జనసేన నాయకులు మరియు కార్యకర్తలు జనసైనికులు వీర మహిళలు పాల్గొనడం జరిగింది.

## భృగుబండ, వడ్డెర వాసుల చిరకాల కోరిక నెరవేర్చిన బొర్రా



శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి బండ బృగుబండ గ్రామంలో శనివారం విజన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నెరవేరిన చిరకాలపు కల.గత నాలుగు నెలల క్రితం విజన్ ఫౌండేషన్ వారు వడ్డెర కాలనీలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో త్రాగునీటి సమస్యలను బొర్రాకీ తెలియజేశారు. తక్షణమే స్పందించిన బొర్రా శనివారం గ్రామంలోని వడ్డెర కాలనీకి ఎస్సీ కాలనీకి అనుసంధానంగా మంచినీటి బోరుని వేయించడం జరిగినది. కాలనీవాసులు ఆనందంతో హర్షాన్ని వ్యక్తం చేశారు. బొర్రాకి రుణపడి ఉంటామని బొర్రా చేసే సహాయాలు ప్రజలు ఎవరు మరువలేనివని మాటిస్తే తప్పని నైజం బొర్రా ది అని మరొకసారి నిరూపించుకున్నారని గ్రామస్తులందరూ ఆయన ఉదార హృదయాన్ని ఆయన సేవలను కొనియాడారు మా కష్ట సుఖాల్లో ఒకడైన మా బొర్రా వెంటే మేముంటాము అని గ్రామస్తులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అభ్యర్థి ఇనుకొల్లు శివ, మండల కార్యదర్శి బొజ్జ రామకృష్ణ, మండల కమిటీ నెంబరు గొల్లపల్లి ఏసుబాబు, గ్రామ అధ్యక్షుడు గుంజు నాగరాజు మరియు కుంచాల రమణయ్య తురక గోపి తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 24 మార్చి 2024







## దేవా వరప్రసాద్ కు ఘనస్వాగత పలికిన బొమ్మిడి నాయకర్

శతఘ్ని న్యూస్: నరసాపురం, టీడీపీ-బీజేపీ పార్టీలు బలపరిచిన రాజోలు నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవా వరప్రసాద్ నరసాపురం విచ్చేసిన సందర్భంగా నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బొమ్మిడి నాయకర్ మరియు జనసేన శ్రేణులు వారికి ఘన స్వాగతం పలికడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన-టీడీపీ-బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ కు ఘన నివాళులు



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశవబట్ల విజయ్ ఆధ్వర్యంలో భారతమాత ముద్దు బిడ్డలు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల త్యాగాలను షహీద్ దివాస్ సందర్భంగా స్మరించుకుంటూ వారి స్మృతికి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన విజయ్ మాట్లడుతూ భారతదేశ చరిత్రలో 1931 మార్చి 23 ఓ విషాద దినం అని, మన దేశం కోసం ఆ ముగ్గురు భారతదేశం కోసం ప్రాణాలను తృణప్రాయంగా త్యజించి అమరులయ్యారు. ప్రతి ఒక్క భారతీయుడు ఈ ముగ్గురు యోధులకు ఈ ఒక్కరోజే కాకుండా ప్రతిరోజూ నివాళులు అర్పించాలి. ఎందరో మహనీయులు దేశం కోసం ప్రాణాలు అర్పిస్తే మనం ఈరోజు స్వేచ్ఛ సమానత్వం అనుభవిస్తున్నాము అని అన్నారు తుమరాడ చిన్న మాట్లాడుతు భారత బానిస సంకెళ్లు తెంచడం కోసం అతి చిన్న వయసులోనే ప్రాణాలు అర్పించిన మహనీయులు వారు అని 1928 లాలా లజపతి రాయ్ మరణానికి కారణమైన బ్రిటిష్ ప్రభుత్వం పై పగతీర్చుకోవడానికి, ఫిరోజ్ పూర్ లో బ్రిటిష్ పోలీసు అధికారి 'జె.పి. సాండర్స్' ను హతమార్చినందుకు 1931 మార్చి 23న ఉరిశిక్షకు గురయ్యారు అని అంతేకాకుండా జైల్లో ఉన్నప్పుడు కూడా భగత్ సింగ్ ఉద్యమాలు చేయడం ఆపలేదు అని బ్రిటీష్ ఖైదీలకి, భారతీయ ఖైదీలకి చూపిస్తున్న అసమానతలని పారద్రోలడానికి, 63 రోజుల పాటు, నిరాహార దీక్ష చేశారు అని "ఇంక్విలాబ్ జిందాబాద్!" అని నినదించింది భగత్ సింగ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో అత్తిలి బాబి ఇమ్మంది బెనర్జీ సందక రమణ బైరెడ్డి కొండయ్య తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లకు ఘన నివాళులు



శతఘ్ని న్యూస్: నంద్యాల, భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా శనివారం నంద్యాల పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాల వేసిన రాచమడుగు చందు, సుందర్, గురు ఆధ్వర్యంలో నంద్యాల జనసేన నాయకులు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.

## జనసేన నాయకుడిపై హత్యాయత్నంకు పాల్పడినవారిని కఠినంగా శిక్షించాలి: పెంటేల బాలాజీ



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట, ఓటమి భయంతో వైసీపీ నాయకులు ప్రతిపక్ష నాయకులపై భౌతిక దాడులకు పాల్పడుతున్నారని, రానున్న రోజుల్లో వైసీపీ గుండాలకు తగిన రీతిలో బుద్ధి చెప్తామని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో దుర్గి మండలం, మించాలపాడు గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకులు పసుపులేటి ప్రసాదు, పసుపులేటి హనుమంతరావు, సింగంశెట్టి మధు, దాసరి చెన్నయ్యలపై దారి కాచి వైసీపీ వర్గీయులు హత్యాయత్నానికి పాల్పడిన ఘటనను బాలాజీ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ అంతు చూస్తాం.. చంపేస్తాం.. అంటూ గాయాలు పైకి కనపడకుండా పిడిగుద్దులు గుప్పించారు. నలుగురు జనసేన నేతలను దారుణంగా చితకబాదారు. గొడ్డళ్లతో కారును ధ్వంసం చేశారని వివరించారు. చిలకలూరిపేట సభకు వెళ్లిరావడం, ఉమ్మడి అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం చేస్తున్నారన్న కసితో ఇటువంటి దాడులకు పాల్పడుతున్నారనీ ఆరోపించారు. ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ అధికార వైసీపీలో అభద్రతాభావం పెరిగిపోయిందని, ఓటమి తప్పదని నిరాశతో ప్రతిపక్షాలపై దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. మరోవైపు టీడీపీ కడప అసెంబ్లీ అభ్యర్థి రెడ్డెప్ప మాధవిని గన్నవరం నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా చాలా ప్రాంతాల్లో వైసీపీ జెండాలు, సిద్ధం పోస్టర్లు, జెండా దిమ్మెలకు రంగులను తొలగించకుండా అలాగే ఉంచిన విషయాన్ని ఫొటోలు తీస్తే, ఆమె కారుపై దాడిచేసి నడిరోడ్డుపై దౌర్జన్యానికి పాల్పడ్డారని తెలిపారు. ఇటువంటి సంఘటనలు ఎటువంటి సంకేతాలు అందిస్తాయో వైసీపీ ఆలోచించుకోవాలని సూచించారు. ప్రశ్నిస్తే దాడులు, తమ పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తే హత్యాయత్నమా...? అసలు ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నామా అని ప్రశ్నించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతమైతే సహించేది లేదన్నారు. ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ గతిని మార్చనున్నాయని, ఈ ఎన్నికల్లో ఉమ్మడి కూటమి పోరాడుతున్నది అరాచకాన్ని, హింసను, కక్ష సాధింపుని నమ్ముకున్న పార్టీతో అన్న విషయాన్ని జనసేన పార్టీ అధినేత గతంలోనే స్పష్టం చేశారని గుర్తు చేశారు. అధికారులు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సర్వేపల్లిలో కూటమిని గెలిపించి తీరుతాం

శతఘ్ని న్యూస్: సర్వేపల్లి, నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు మరియు సర్వేపల్లి నియోజకవర్గం ముత్తుకూరు మండల ప్రధాన మండల కార్యదర్శి రహీం జనసేన-తెలుగుదేశం-బీజెపి ఉమ్మడి అభ్యర్థి మాజీ మంత్రివర్యులు పోలీట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని కలవడం జరిగింది. రేపు జరగబోయే ఎన్నికలలో ఉమ్మడి అభ్యర్థి అయిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని 35వేల ఓట్ల మెజార్టీతో సర్వేపల్లి నియోజకవర్గంలో గెలిపించి తీరుతామని చెప్పి ఆయనకు భరోసానివ్వడంతోపాటు సర్వేపల్లి నియోజకవర్గంలోని ముత్తుకూరు మండలంలో అత్యధిక మెజార్టీని ఇవ్వడానికికి జనసేన పార్టీ నుంచి మా వంతు మేము కృషి చేస్తామని చెప్పి మనస్ఫూర్తిగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని, శ్రీహరి ముత్తుకూరు మండల ఉపాధ్యక్షుడు అశోక్ ప్రధాన కార్యదర్శి కావలి పవన్, రేగల వెంకటేష్, కోశాధికారి కావలి మస్తాన్, అధికార ప్రతినిధి పట్టపు నవీన్, టిపి గూడూరు మండల నాయకులు యేసయ్య, షేక్ సర్దార్, మనుబోలు మండల నాయకుల సుధాకర్ పాల్గొన్నారు.




## తెలుగు జాతి గౌరవాన్ని పెంచిన నటుడు రామ్ చరణ్: తాలూకా అధ్యక్షులు రాహుల్ సాగర్



శతఘ్ని న్యూస్: ఎమ్మిగనూరు, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ 39వ జన్మదిన వారోత్సవాల్లో భాగంగా ఎమ్మిగనూరు తాలూకా మెగా ఫాన్స్ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక వేదాస్ వృద్ధాశ్రమం నందు వృద్ధులకు కొబ్బరి బొండం మరియు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా తాలూకా అధ్యక్షులు రాహుల్ సాగర్ మాట్లాడుతూ తండ్రి మెగాస్టార్ చిరంజీవి బాటలో నడుస్తూ ఎంతోమంది అభిమానులకు ఆదర్శంగా నిలిచిన నటుడు రామ్ చరణ్ ని భవిష్యత్తులో రామ్ చరణ్ చేపట్టిన సేవా కార్యక్రమాలు అయినా, కొత్త సినిమాలైనా ఘనవిజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, రషీద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
ఆదివారం, 24 మార్చి 2024




# కె.పి.హెచ్.బిలో కాలనీ మోడీ మీట్ & గ్రీట్





శతఘ్ని న్యూస్: కె.పి.హెచ్.బి కాలనీ 5వ ఫేస్ పార్క్ నందు మోడీ మీట్ & గ్రీట్ కార్యక్రమములో భాగంగా బిజెపి మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ప్రేమ కుమార్ రాజేందర్ ని సాదరంగా ఆహ్వానించారు. కొద్దిసేపు పార్క్ లోని వాకర్స్ మరియు జనసేన నాయకులు, బీజేపి నాయకులతో కలసి అల్పాహారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ మల్కాజిగిరిలో స్వయంగా భారత ప్రధానమంత్రి మోడీ ఎన్నికల ప్రచారం ప్రారంభించడం జరిగిందని, యావత్ తెలంగాణ మోడీ ఆలోచనతో 370 సీట్లకు పైగా బీజేపీ సొంతంగా గెలవాలనే నినాదాన్ని నిజం చేయాలని, దాంట్లో మల్కాజిగిరి కూడా ఉండాలని చెప్పి వారు సమర శంఖం పూరించడం జరిగిందన్నారు. తెలంగాణ ఉద్యమకారుడిగా నా చరిత్ర మీ కళ్ళ ముందు కదలాడుతుంది అని ఏ అకుంఠిత దీక్ష కోసమైతే పోరాడేమో అదంతా మీ కళ్ళ ముందు ఉంది అని తొలి ఆర్థిక మంత్రిగా, కరోనా సమయంలో ఆరోగ్య మంత్రిగా పనిచేసిన విషయం కూడా మీరు చూశారని, మల్కాజ్గిరిలో పార్లమెంట్ అభ్యర్థిగా నేను మీ ముందుకి వచ్చాను అని, ఇక్కడ బిగ్గెస్ట్ ఛాలెంజ్ నిరుద్యోగం అని, భారత ప్రభుత్వ సహకారంతో స్కిల్ డెవలప్మెంట్ సంస్థలతో మేక్ ఇన్ ఇండియాను మేడిన్ ఇండియా అనే నినాదంతో ఈ నియోజకవర్గంలో ఉపాధి అవకాశాలు కల్పిస్తానని మాట ఇస్తున్నానని అన్నారు. కేంద్రంలో మోడీ సర్కారు ఉంది కాబట్టి దరఖాస్తు పెట్టి దండం పెట్టే అవసరం లేకుండా మీ బిడ్డగా వాటిని పరిష్కారం చేస్తాను అని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు.

అనంతరం జనసేన పార్టీ ఆఫీస్ లో భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకుని ప్రేమ కుమార్ పిలుపు మేరకు జనసేన పార్టీ ఆఫీసులో ఈటెల రాజేందర్ భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ విప్లవానికి ఉరివేసిన రోజు: భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ వర్ధంతి నేడు అని, ఆ ముగ్గురు విప్లవానికి నిలువుటద్దంగా నిలిచారు అని, బ్రిటిష్ దుర్మార్గపు పాలనలో చిక్కుకున్న భారత దేశానికి విముక్తి కలిగించేలా.. దేశ ప్రజల్లో విప్లవ స్ఫూర్తిని నింపి భారత స్వాతంత్ర్యోద్యమాన్ని మరో మెట్టు ఎక్కించారు. మన స్వాతంత్ర్యం మన చేతుల్లోనే ఉందని అని, భావించిన ఆ ముగ్గురు బ్రిటిష్ అధికారులపై తిరగబడ్డారు. ఆ ముగ్గురిలో దేశ ప్రజల్లో పోరాట స్ఫూర్తి జ్వాలలు రగిలించే శక్తిని గ్రహించిన అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం ఆ పోరాటాన్ని అణచివేసే ప్రయత్నం చేసింది అని, స్వాతంత్రోద్యమ తీవ్రవాదులుగా పేర్కొంటూ ముగ్గుర్ని ఒకేసారి ఉరి తీసింది బ్రిటిష్ ప్రభుత్వం. 1931 మార్చి 23న భారత స్వాతంత్ర విప్లవకారులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లను బ్రిటిష్ ప్రభుత్వం ఉరి తీసింది. అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ లు, డివిజన్ నాయకులు బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, బీజేపి మెడ్చల్ జిల్లా సెక్రెటరీ ప్రీతం రెడ్డి, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కష్టాన్ని గుండెల్లో దాచుకుంటా:పెమ్మసాని చంద్రశేఖర్

శతఘ్ని న్యూస్: గుంటూరు, ఏ రాజకీయ పార్టీకైనా కార్యకర్తలే కొండంత అండ అని, పార్టీ విజయంలో కార్యకర్తల కృషిని, త్యాగాన్ని గుండెల్లో దాచుకుంటానని గుంటూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మూడవ జాబితాలో గుంటూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థిగా ప్రకటించిన నేపథ్యంలో జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆయనను దుస్సాలువాతో సన్మానించి, స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ పార్టీ విజయంలో భాగస్వామ్యులైన ప్రతీ కార్యకర్తకు మంచి భవిష్యత్తు ఉండేలా తాను స్వయంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జన్మభూమి రుణం తీర్చుకునే అవకాశం ఇప్పుడు లభించిందని, ప్రజలు తనను ఆశీర్వదించాలని కోరారు. పార్లమెంట్ పరిధిలో కొన్నాళ్లుగా పేరుకుపోయిన సమస్యల్ని వీలైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు. ముఖ్యంగా కేంద్ర నిధులతో ప్రతీ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర సహకారం కోసం పార్లమెంటు లో తన గళాన్ని బలంగా వినిపిస్తామన్నారు. జనసేన-టీడీపీ-బీజేపీ, పొత్తు రాష్ట్ర ప్రయోజనాల కోసమేనని వ్యాఖ్యానించారు. క్షేత్రస్థాయిలో అందరూ సమిష్టిగా కృషి చేసి వైసీపీని రాష్ట్రం నుంచి తరిమేయాల్సిన అవసరం ఉందని పెమ్మసాని అన్నారు. జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి మాట్లాడుతూ పెమ్మసాని చంద్రశేఖర్ రాజకీయ అరంగేట్రంలోనే సంచలనాలకు కేంద్ర బిందువుగా మారారన్నారు. పెమ్మసాని తొలి అడుగు నవశఖానికి నాంది అంటూ ప్రజల హృదయాలకు దగ్గరయ్యాడని కొనియాడారు. పెమ్మసాని లాంటి విద్యావంతులు పార్లమెంటు కు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పెమ్మసాని గెలుపు కోసం జనసేన క్షేత్రస్థాయిలో అత్యంత బలంగా కృషి చేస్తుందని ఆళ్ళ హరి తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బీ ఆర్ అంభేద్కర్ ప్రసంగాల పుస్తకాన్ని పెమ్మసానికి మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు గోళ్ల అరుణ్ కుమార్, రాష్ట్ర రెల్లి యువత నాయకుడు సోమి ఉదయ్ కుమార్, మైనారిటీ నేత సయ్యద్ షర్ఫుద్దీన్ అందించారు. కార్యక్రమంలో షేక్ నాజర్ వలి, నందూరి స్వామి, అలా కాసులు, స్టూడియో బాలాజీ, గడ్డం రోశయ్య తదితరులు పాల్గొన్నారు.



# రెడ్డి అప్పల నాయుడుకి పవన్ కళ్యాణ్ భరోసా




శతఘ్ని న్యూస్: మంగళగిరి, శనివారం మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏలూరు జనసేన ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు తాడేపల్లిగూడెం జనసేనపార్టీ ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ తో కలిసి పవన్ కళ్యాణ్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రానున్న రోజుల్లో మీకు పార్టీ న్యాయం చేస్తుందని రెడ్డి అప్పల నాయుడుకి పవన్ కళ్యాణ్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉభయగోదావరి జిల్లాల ఎన్నికల కన్వీనర్ రాఘవయ్య చౌదరి పాల్గొన్నారు.

# మర్రాపు సురేష్ ఆధ్వర్యంలో జనసేనలో చేరికలు




శతఘ్ని న్యూస్: గజపతినగరం, నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రాపు సురేష్ ఆధ్వర్యంలో బొండపల్లి మండలం కో-కన్వీనర్ గుద్దుల పైడిరాజు (జానీ) కొత్తపాలెం పంచాయతీ, జీడిపాలెం గ్రామం మాజీ సర్పంచ్ దాట్ల సింహాచలం, వైయస్సార్సిపి వార్డు మెంబర్లు దాట్ల పైడమ్మ, రాంబాబు శంకర్ గౌరీష్ లక్ష్మి, సింహాచలం దిలీప్ ఆదిలక్ష్మి రాంబాబు శంకర్ గౌరీ లక్ష్మి అప్పన్న బాబు, గ్రామానికి చెందిన 30 మంది జనసేన పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా మర్రాపు సురేష్ మాట్లాడుతూ అవినీతి, అరాచకం పోవాలి, అభివృద్ధి, సంక్షేమం రావాలి అని నినదిస్తూ, గ్రామంలో వైసీపీకి షాక్ ఇచ్చిన నాయకులు, ఎన్నికలకు ముందే చేతులెత్తేసే పరిస్థితుల్లో వైయస్సార్సిపి, సమిష్టిగా భారీ విజయం వైపు దూసుకెళుతున్న జనసేన-టిడిపి శ్రేణులు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో రాష్ట్ర సమగ్ర అభివృద్ధి జరగడం ఖాయమని వారందరికీ జనసేన కండువా వేస్తూ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు డా.రవి కుమార్ మిడతాన, బొండపల్లి మండల కో-కన్వీనర్ కోసురు అప్పన దొర, పైడే రాజు, బాలాజీ, భాను, అశోక్, అనిల్, మహేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.